తీహార్ జైలులో కవితకు అస్వస్థత

- దీన్ దయాల్ ఆస్పత్రికి తరలించిన అధికారులు
- కాసేపట్లో హెల్త్ బులెటిన్ రిలీజ్ చేసే అవకాశం ?
- నాలుగు నెలలుగా జైల్లోనే బీఆర్ఎస్ ఎమ్మెల్సీ..

05

భూపాలపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో నిర్లక్ష్యం!

- క్షీణించిన ఓ మహిళ ఆరోగ్య పరిస్థితి
- పక్కటెముకలు అంతా బాగుందని డిశ్చార్జ్ చేసి ఇంటికి పంపిన వైద్యులు

05

www.aksharadarbar.com
మంగళవారం 16, జూలై 2024
అక్షర దర్బార్
voice of the people
తెలుగు దినపత్రిక వరంగల్ | సంపుటి :02 | సంచిక : 139 | పేజీలు : 05 | వెల : 05



GOVERNMENT OF TELANGANA
REGISTRATION AND STAMPS DEPARTMENT

To
The Deputy Inspector General,
of Registration and Stamps.
Warangal

...sh Reddy,
...Inspector General, (R&S)
...bad

Lr. No. MV / 83 / 2023 Dated 29-12-2023

Sub:- Public Services-Registration and Stamps Department- Medak District- IAR- SRO Cherial - Audit period May 2020 to October 2021 - Special report furnished -Reg.

Ref:- 1) District Registrar MV & Audit Medak at Patancheru Lr. No. MV/215/2023, Dated 28-02-2023.

@@@@@

Kind attention is invited to the subject and references cited. In which District Registrar, & Audit Medak at Patancheru has submitted the special report on Internal Audit paras. Sri. former Sub Registrar, SRO Cherial presently working at Joint Sub Registrar-II RO (OB) ...ngal has registered the document No's 2559/2021 and other (353) violations of the ...issioner and Inspector General (R & S) Hyderabad Memo No G2/257/2019, Dated 26-8- and 29-12-2020 the attested report of the District Registrar, MV & Audit Medak at ...heru is sent herewith to the competent authority for taking necessary action.

...s above)

Yours faithfully
Deputy Inspector General
Registration and Stamps
Nizamabad.

353 ప్లాట్లు అక్రమ రిజిస్ట్రేషన్!

- 1257 సర్క్యూలర్ ను తుంగలో తొక్కిన సబ్ రిజిస్ట్రార్ రాజు
- రెండేళ్ల కిందట చేర్యాల సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో విధులు
- కాసులకు కక్కుర్తిపడి అంతులేని అక్రమాలు
- ఎంవీ అండ్ ఆడిట్ విచారణలో నాన్ లేఅవుట్ ప్లాట్ల రిజిస్ట్రేషన్ల నిర్ధారణ
- ప్రస్తుతం హనుమకొండలో జాయింట్ సబ్ రిజిస్ట్రార్‌గా కొలువు
- ఇక్కడ కూడా తగ్గేదేలే అన్నట్లు సార్ వ్యవహారం
- రోజురోజుకూ పెరిగిపోతున్న ఆయన అక్రమ రిజిస్ట్రేషన్లు
- చోద్యం చూస్తున్న శాఖ ఉన్నతాధికారులు

హనుమకొండ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో జాయింట్ సబ్ రిజిస్ట్రార్గా విధులు నిర్వహిస్తున్న రాజు అక్రమాలు ఒక్కొక్కటిగా బయటకు వస్తున్నాయి. సార్ ఎక్కడ పనిచేసినా వివాదాలకు కేరాఫ్గా నిలుస్తారనే టాక్ వినిపిస్తోంది. రెండేళ్ల కిందట సిద్దిపేట జిల్లా చేర్యాల సబ్ రిజిస్ట్రార్గా విధులు నిర్వహించిన రాజు.. అంతులేని అవినీతికి పాల్పడినట్లు ఆధారాలతో సహా బట్టబయలవడం డిపార్ట్మెంట్లో కలకలం రేపుతోంది. నిబంధనలకు విరుద్ధంగా ఒకటి కాదు రెండు కాదు ఏకంగా 353 నాన్ లేఅవుట్ ప్లాట్లను రిజిస్ట్రేషన్ చేసినట్లు వెలుగులోకి వచ్చింది. నాన్ లేఅవుట్ ప్లాట్లను ఎట్టి పరిస్థితుల్లోనూ రిజిస్ట్రేషన్ చేయకూడదని ప్రభుత్వం 257 సర్క్యూలర్లో స్పష్టం చేసింది. అయితే సర్క్యూలర్ ను తుంగలో తొక్కిన రాజు కాసులకు కక్కుర్తిపడి వందల సంఖ్యలో నాన్ లేఅవుట్ ప్లాట్లను రిజిస్ట్రేషన్ చేయడం ఆ శాఖకు మాయని మచ్చతెస్తున్నది. సబ్ రిజిస్ట్రార్ రాజు ఇక్కడకు వచ్చినప్పటి నుంచి ఎన్ని నాన్ లేఅవుట్ ప్లాట్లకు అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసి ఉంటారనేది ప్రస్తుతం చర్చనీయాంశమైంది.

- అక్షరదర్బార్, ప్రత్యేక ప్రతినిధి

02

రుణమాఫీపై సీఎం క్లారిటీ..

- రేషన్ కార్డు నిబంధన కుటుంబాన్ని గుర్తించడం కోసమే..
- భూమి పాస్ బుక్ ఆధారంగానే రూ. 2 లక్షలు
- కలెక్టర్ల సదస్సులో స్పష్టం చేసిన రేవంత్ రెడ్డి

02

- ప్రభుత్వాలకు కళ్లు, చెవులు మీరే..
- ఏసీ గదులకు పరిమితమైతే సంతృప్తి ఉండదు
- క్షేత్ర స్థాయిలో ప్రజల ఆలోచన ఏంటో తెలుసుకోండి
- సొంత రాష్ట్రంగా భావించి పనిచేయండి
- కలెక్టర్లకు సీఎం రేవంత్‌రెడ్డి దిశానిర్దేశం
- రైతు రుణమాఫీ, ప్రజాపాలన, ధరణి తదితర అంశాలపై సుదీర్ఘ సమీక్ష
- హాజరైన మంత్రులు, ప్రభుత్వ సలహాదారులు, ఉన్నతాధికారులు

ప్రజాహిత పాలన అందించాలి

ప్రభుత్వాలకు కళ్లు, చెవులు కలెక్టర్లేనని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. సచివాలయంలో కలెక్టర్లు, పోలీస్ కమిషనర్లతో మంగళవారం సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో సీఎం రేవంత్‌తో పాటు మంత్రులు, ప్రభుత్వ సలహాదారులు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు. రైతు రుణమాఫీ, ప్రజాపాలన, ధరణి, వ్యవసాయం, హెల్త్, సీజనల్ వ్యాధులు, వన మహోత్సవం, మహిళా శక్తి, ఎడ్యుకేషన్, లా అండ్ ఆర్డర్, భద్రతా సంబంధిత సమస్యలు, యాంటీ డ్రగ్ క్యాంపెయిన్ వంటి అంశాలపై సుదీర్ఘంగా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడిన రేవంత్.. ఎన్నికల కోడ్ ముగిసిన వెంటనే పారదర్శకంగా కలెక్టర్ల బదిలీలు నిర్వహించామని చెప్పారు. ఒక శంకరన్, ఒక శ్రీధరన్ లా సామాన్య ప్రజలు ఎప్పుడూ గుర్తు పెట్టుకునేలా పనిచేయాలని కలెక్టర్లకు సూచించారు. తెలంగాణను మీ సొంత రాష్ట్రంగా భావించి పనిచేయాలని రేవంత్ ఆదేశించారు. - అక్షర దర్బార్, హైదరాబాద్

03

అక్షర దర్బార్ voice of the people తెలుగు దినపత్రిక

353 ప్లాట్లు అక్రమ రిజిస్ట్రేషన్!

257 సర్క్యులర్‌ను తుంగలో తొక్కిన సబ్ రిజిస్ట్రార్ రాజు

- రెండేళ్ల కిందట చేర్యాల సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో విధులు
- కాసులకు కక్కుర్తిపడి అంతులేని అక్రమాలు
- ఎంవీ అండ్ ఆడిట్ విచారణలో నాన్ లేఅవుట్ ప్లాట్ల రిజిస్ట్రేషన్ల నిర్ధారణ
- ప్రస్తుతం హనుమకొండలో జాయింట్ సబ్ రిజిస్ట్రార్‌గా కొలువు
- ఇక్కడ కూడా తగ్గేదేలే అన్నట్లు సార్ వ్యవహారం
- రోజురోజుకీ పెరుగిపోతున్న ఆయన అక్రమ రిజిస్ట్రేషన్లు
- చోద్యం చూస్తున్న శాఖ ఉన్నతాధికారులు

అక్షర దర్బార్, ప్రత్యేక ప్రతినిధి :

హనుమకొండ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో జాయింట్ సబ్ రిజిస్ట్రార్‌గా విధులు నిర్వహిస్తున్న రాజు అక్రమాలు ఒక్కొక్కటిగా బయటకు వస్తున్నాయి. సార్ ఎక్కడ పనిచేసినా వివాదాలకు కేరాఫ్‌గా నిలుస్తారనే టాక్ వినిపిస్తోంది. రెండేళ్ల కిందట సిద్దిపేట జిల్లా చేర్యాల సబ్ రిజిస్ట్రార్‌గా విధులు నిర్వహించిన రాజు.. అంతులేని అవినీతికి పాల్పడినట్లు ఆధారాలతో సహా బట్టబయలవడం డిపార్ట్‌మెంట్‌లో కలకలం రేపుతోంది. నిబంధనలకు విరుద్ధంగా ఒకటి కాదు రెండు కాదు ఏకంగా 353 నాన్ లేఅవుట్ ప్లాట్లను రిజిస్ట్రేషన్ చేసినట్లు వెలుగులోకి వచ్చింది. నాన్ లేఅవుట్ ప్లాట్లను ఎట్టి పరిస్థితుల్లోనూ రిజిస్ట్రేషన్ చేయకూడదని ప్రభుత్వం 257 సర్క్యులర్‌లో స్పష్టం చేసింది. అయితే సర్క్యులర్‌ను తుంగలో తొక్కిన రాజు కాసులకు కక్కుర్తిపడి వందల సంఖ్యలో నాన్ లేఅవుట్ ప్లాట్లను రిజిస్ట్రేషన్ చేయడం ఆశాఖకు మాయని మచ్చ తెస్తున్నది. సబ్ రిజిస్ట్రార్ రాజు అక్రమంగా 353 నాన్ లే అవుట్ ప్లాట్లకు రిజిస్ట్రేషన్ చేశారని శాఖ ఆడిట్ విచారణలో తేలింది. అప్పటి మెదక్ జిల్లా రిజిస్ట్రార్ 2023 ఫిబ్రవరి 28న (లెటర్ నంబర్ ఎంవీ /215/2023) విచారణ నివేదికను స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖ నిజామాబాద్ డీఐజీకి పంపినట్లు తెలిసింది. కాగా అప్పటికే చేర్యాల నుంచి బదిలీపై వచ్చిన రాజు హనుమకొండ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో జాయింట్ సబ్ రిజిస్ట్రార్‌గా విధుల్లో చేరారు. దీంతో నిజామాబాద్ జిల్లా స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖ డీఐజీ రాజుపై చర్యల కోసం తమ శాఖ వరంగల్ డీఐజీకి (ఎల్ఆర్ నంబర్ ఎంవీ/83/2023) 29-12-2023న లెటర్ పంపారు. అయితే ఆరు నెలలు గడుస్తున్నా సబ్ రిజిస్ట్రార్ రాజుపై చర్యలు తీసుకోకపోవడం అనుమానాలకు తావిస్తోంది. ఈక్రమంలోనే జాయింట్ సబ్ రిజిస్ట్రార్ రాజు హనుమకొండలో కూడా తగ్గేదేలే అన్నట్లు తన అక్రమ దందాను మరింత విస్తరించినట్లు



GOVERNMENT OF TELANGANA
REGISTRATION AND STAMPS DEPARTMENT

From
K.V.Ramesh Reddy,
Deputy Inspector General, (R&S)
Nizamabad

To
The Deputy Inspector General,
of Registration and Stamps,
Warangal

Lr. No. MV / 83 / 2023 Dated 29-12-2023

Madam,

Sub:- Public Services-Registration and Stamps Department- Medak District- IAR- SRO Cherial - Audit period May 2020 to October 2021 - Special report furnished -Reg.

Ref:- 1) District Registrar MV & Audit Medak at Patancheru Lr. No. MV/215/2023, Dated 28-02-2023.

@@@@@

Kind attention is invited to the subject and references cited. In which District Registrar, MV & Audit Medak at Patancheru has submitted the special report on Internal Audit paras. Sri. Raju former Sub Registrar, SRO Cherial presently working at Joint Sub Registrar-II RO (OB) Warangal has registered the document No's 2559/2021 and other (353) violations of the Commissioner and Inspector General (R & S) Hyderabad Memo No G2/257/2019, Dated 26-8-2020 and 29-12-2020 the attested report of the District Registrar, MV & Audit Medak at Patancheru is sent herewith to the competent authority for taking necessary action.

Encl (As above)

Yours faithfully
Deputy Inspector General
Registration and Stamps,
Nizamabad.

తెలుస్తుంది. ఇక్కడ పెద్ద సంఖ్యలో నాన్ లేఅవుట్ ప్లాట్లను ఆయన రిజిస్ట్రేషన్ చేసినట్లు సమాచారం. దీంతో చేర్యాలలో 353 నాన్ లేఔట్ ప్లాట్లను అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసిన సబ్ రిజిస్ట్రార్ రాజు ఇక్కడకు వచ్చినప్పటి నుంచి ఎన్ని నాన్ లేఅవుట్ ప్లాట్లకు అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసి ఉంటారనేది ప్రస్తుతం చర్చనీయాంశమైంది.

మరింత పెరిగిన అక్రమాలు

నిజామాబాద్ డీఐజీ నుంచి తమకు అందిన విచారణ నివేదిక ఆధారంగా సబ్ రిజిస్ట్రార్ రాజుపై వరంగల్ ఉన్నతాధికారులు శాఖాపరమైన చర్యలు తీసుకోవాల్సి ఉంది. అయితే నివేదిక అంది నెలలు గడుస్తున్నా ఇప్పటి వరకు అక్రమాలకు పాల్పడిన సబ్ రిజిస్ట్రార్ రాజుపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం పలు రకాల అనుమానాలకు తావిస్తోంది. చేర్యాలలో విచారణ ఎదుర్కొని బదిలీపై వచ్చిన సబ్ రిజిస్ట్రార్ రాజు ఇక్కడ కూడా చాలా నాన్ లేఅవుట్ ప్లాట్లు రిజిస్ట్రేషన్ చేస్తున్నారనే ఫిర్యాదులు వెల్లువెత్తుతున్నాయి. ప్రధానంగా విచారణలో చేర్యాల అక్రమాలు నిర్ధారణ అయినా కూడా ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవడంలో తాత్సారం చేస్తుండటంతో అక్రమార్కులను ప్రోత్సహించటమేనన్న చర్చ సాగుతోంది. ఈక్రమంలోనే తననేం చేయలేరన్న ధైర్యంతో సబ్ రిజిస్ట్రార్ రాజు అక్రమాలకు మరింత పదును పెట్టినట్లు తెలుస్తోంది. ఈ క్రమంలోనే తాజాగా సబ్ రిజిస్ట్రార్ రాజుపై చర్యలు తీసుకోవాలని హనుమకొండకు చెందిన బాధితులు రిజిస్ట్రేషన్ కార్యాలయం వద్ద ఆందోళనకు దిగడం కలకలంరేపింది. వడ్డేపల్లిలో 1200 గజాల భూమిని తనకు తెలియకుండానే సబ్ రిజిస్ట్రార్ రాజు రిజిస్ట్రేషన్ పూర్తిచేశాడని బాధితులు ఆరోపిస్తున్నారు. ఇలాంటి బాధితులు అనేకమంది ఉన్నట్లు తెలుస్తోంది. ఇంత జరుగుతున్నా రాజుపై చర్యలకు ఉన్నతాధికారులు ఉపేక్షిస్తుండటాన్ని బాధితులు ప్రశ్నిస్తున్నారు. రాజు హనుమకొండకు వచ్చిన తర్వాత చేసిన రిజిస్ట్రేషన్లపై ఉన్నతాధికారులు విచారణ జరిపితే వాస్తవాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉంది. అక్రమాలకు పాల్పడినట్లు తేలిన విచారణ నివేదిక తమ చేతిలో ఉన్నందున ఇప్పటికైనా ఉన్నతాధికారులు ఆయనపై చర్యలు తీసుకుంటారా లేదా అన్నది వేచి చూడాల్సిందే.

తెలంగాణ రైతులకు తీపి కబురు

- ఈనెల 18న ఖాతాల్లో లక్ష జమ
- రుణమాఫీపై రేవంత్ ప్రభుత్వం కీలక నిర్ణయం

అక్షర దర్బార్, హైదరాబాద్ : రైతులకు తెలంగాణ ప్రభుత్వం మరో గుడ్ న్యూస్ చెప్పింది. రూ. 2 లక్షల రుణమాఫీ ప్రక్రియ ప్రారంభానికి ముహూర్తం ఖరారు చేసింది. ఈనెల 18వ తేదీ నుంచి రుణమాఫీ నిధుల జమ ప్రాసెస్ మొదలుపెట్టనున్నట్లు తెలిపింది. మొదటి దఫాలో భాగంగా లక్ష రూపాయల వరకు పంట రుణాలను మాఫీ చేయనున్నట్లు ప్రకటించింది. 18వ తేదీ సాయంత్రంలోగా రైతుల రుణ ఖాతాల్లో నగదు జమ కానున్నట్లు వెల్లడించింది. అదే రోజు రైతు వేదికల్లో రుణమాఫీ లబ్దిదారులతో సంబురాలు నిర్వహించనున్నారు. ఇందులో మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ,ప్రజాప్రతినిధులు పాల్గొంటారు. రుణమాఫీ నిధులు పక్కదారి పట్టకుండా బ్యాంకర్లకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. రుణమాఫీ కోసం ప్రభుత్వం విడుదల చేసిన నిధులను ఇతర ఖాతాల్లో జమ చేసుకుంటే బ్యాంకర్లపై కఠిన చర్యలు తీసుకుంటామని ప్రభుత్వం హెచ్చరించింది.

కుటుంబానికి రూ. రెండు లక్షలు

తెలంగాణలో భూమి ఉన్న ప్రతి రైతు కుటుంబానికి రూ.2 లక్షల మేర రుణమాఫీ అమలు చేస్తామని ఎన్నికల హామీల్లో భాగంగా ప్రకటించారు. రేషన్ కార్డుల ఆధారంగా డేటా బేస్ రెడీ చేశారు. కుటుంబాల ప్రాతిపతిక తీసుకున్నారు. 2018 డిసెంబర్ 12 నుంచి 2023 డిసెంబర్ 13 వరకూ పంట రుణాలు తీసుకున్నవారికి రూ.2 లక్షల రుణమాఫీ వర్తిస్తుంది. ఆగస్టు 15లోగా అర్హులైన ప్రతి ఒక్కరికి రూ.2లక్షల వరకు మాఫీ చేస్తామని ప్రభుత్వం ప్రకటించినప్పటి నుండి బ్యాంకర్ల వద్ద నుంచి సమాచారం తీసుకునే ప్రయత్నంలో వ్యవసాయశాఖ ఉంది. బ్యాంకర్లు ఇచ్చిన నివేదికల ఆధారంగా రుణమాఫీ చేస్తున్నారు. మార్గదర్శకాలలో కొంత గందరగోళం ఉండడంతో రుణమాఫీ అర్హుల జాబితాలో తమ పేరు ఉంటుందా లేదా అన్న ఆలోచనలో రైతులు ఉన్నారు. కటాఫ్ తేదీ ప్రకారం కొంత మంది రైతులు రుణాలు తీసుకొని తిరిగి చెల్లించారు . వారు కొత్త రుణాలు తీసుకోకపోతే రుణమాఫీ వర్తిస్తుందా లేదా అన్న సందేహాలతో రైతులు ఉన్నారు. వారందరికీ క్లారిటీ ఇవ్వాలని రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు.

ఆగస్టు పదిహేను లోపు మరో రూ. లక్ష

ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రక్రియ మొదలైంది. భూమి ఉన్న ప్రతి రైతు కుటుంబానికీ రూ.2లక్షల వరకు పంట రుణమాఫీ వర్తించనుంది. ఈ పథకాన్ని స్వల్పకాలిక పంట రుణాలకు వ ర్తింపజేస్తారు. 2018 డిసెంబరు 12వ తేదీ లేదా ఆ తర్వాత మంజూరైన, రెన్యూవల్ అయిన రుణాలకు, 2023 డిసెంబర్ 9 నాటికి బకాయి ఉన్న పంట రుణాలకు ఈ పథకాన్ని అమలు చేస్తారు. పౌరసరఫరాల శాఖ జారీ చేసిన ఆహారభద్రత కార్డును ప్రమాణికంగా తీసుకుంటున్నారు. కుటుంబ ప్రాతిపదికన తీసుకుంటున్నందున ఈ షరతులు పెట్టారు.

రేషన్ కార్డుకు లింక్ పెట్టొద్దు

- ఆరోగ్యశ్రీపై అధికారులకు సీఎం ఆదేశాలు

అక్షర దర్బార్, హైదరాబాద్ : ఆరోగ్యశ్రీపై అధికారులకు తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి కీలక ఆదేశాలు జారీ చేశారు. ఈ పథక లబ్ధిదారుల ఆరోగ్య శ్రీ కార్డును రేషన్ కార్డుతో అనుసంధానం చేసే అవసరం లేదని స్పష్టంచేశారు. కలెక్టర్ల సదస్సులో ఆరోగ్యశ్రీపై సీఎం కీలక నిర్ణయాలు తీసుకున్నారు. రాష్ట్రంలో అందరికీ ఆరోగ్యశ్రీ కార్డులు అందేలా చూడాలని చెప్పారు. తెలంగాణలో ప్రతి ఒక్కరికీ డిజిటల్ హెల్త్ ప్రొఫైల్ రూపొందించాలని తెలిపారు. ఆర్ఎంపీ, పీఎంపీలకు శిక్షణ ఇవ్వాలని, అనంతరం సర్టిఫికెట్ ఇవ్వాలన్న డిమాండ్ ఉందని చెప్పారు. ఇందుకోసం అధ్యయనం చేసి కొత్త జీవో ఇచ్చే అంశాన్ని పరిశీలించాలని అధికారులకు రేవంత్ రెడ్డి సూచించారు. ఆర్ఎంపీ, పీఎంపీల సమస్యలను తొలగించేలా చూడాలని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో పనిచేసే డాక్టర్లకు పారితోషికం ఎక్కువ అందించి ప్రోత్సహించేలా చర్యలు తీసుకోవాలని చెప్పారు. సర్కారు దవాఖానాల్లో ప్రతి బెడ్‌కు ఓ సీరియల్ నెంబర్ ఉండేలా చూడాలని తెలిపారు. గిరిజన ప్రాంతాల్లో సరైన వైద్య సదుపాయం అందేలా చూడాలన్నారు. ఆసుపత్రుల నిర్వహణ కోసం ప్రత్యేక వ్యవస్థ ఉండేలా చూడాలని తెలిపారు. కాగా రేషన్ కార్డుకు ఆరోగ్యశ్రీ లింకు పెట్టవద్దని సీఎం రేవంత్ రెడ్డి అధికారులకు ఇచ్చిన ఆదేశాలను స్వాగతిస్తున్నామని మాజీ మంత్రి హరీశ్ రావు ట్వీట్ చేశారు.

రుణమాఫీపై సీఎం క్లారిటీ..

- రేషన్ కార్డు నిబంధన కుటుంబాన్ని గుర్తించడం కోసమే..
- భూమి పాస్ బుక్ ఆధారంగానే రూ. 2 లక్షలు..
- కలెక్టర్ల సదస్సులో స్పష్టంచేసిన రేవంత్ రెడ్డి

అక్షర దర్బార్, హైదరాబాద్ : రైతులకు ఒకేసారి రూ. 2 లక్షల రూపాయల రుణ మాఫీకి సంబంధించి వస్తున్న అనుమానాలకు సీఎం రేవంత్‌రెడ్డి క్లారిటీ ఇచ్చారు. రుణమాఫీకి రేషన్ కార్డు నిబంధనపై ముఖ్యమంత్రి స్పష్టత ఇచ్చారు. రేషన్ కార్డు నిబంధన అనేది కేవల కుటుంబాన్ని గుర్తించేందుకే అని .. భూమి పాస్‌బుక్ ఆధారంగానే రూ.2 లక్షల రుణమాఫీ ఉంటుందని వెల్లడించారు. రూ. 2 లక్షల రైతు రుణమాఫీకి సంబంధించి మార్గదర్శకాలు విడుదల తర్వాత రేషన్ కార్డు నిబంధన అంశంతో చాలా మందికి అనుమానాలు వ్యక్తం కావడంతో ఈ విధమైన క్లారిటీ ఇచ్చారు సీఎం రేవంత్‌రెడ్డి. మంగళవారం నిర్వహించిన కలెక్టర్ల సదస్సులో సీఎం రేవంత్‌రెడ్డి పై విధంగా స్పందించారు. భూమి పాస్ బుక్ ఆధారంగానే కుటుంబానికి రూ.2 లక్షల పంట రుణమాఫీ చేస్తామన్నారు. కేవలం కుటుంబాన్ని గుర్తించడానికి మాత్రమే రేషన్ కార్డు నిబంధన పెట్టామన్నారు.

కలెక్టర్ల సదస్సులో మాట్లాడుతున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

- ప్రభుత్వాలకు కళ్లు, చెవులు మీరే..
- ఏసీ గదులకు పరిమితమైతే సంతృప్తి ఉండదు
- క్షేత్ర స్థాయిలో ప్రజల ఆలోచన ఏంటో తెలుసుకోండి
- సొంత రాష్ట్రంగా భావించి పనిచేయండి
- కలెక్టర్లకు సీఎం రేవంత్ రెడ్డి దిశానిర్దేశం
- రైతు రుణమాఫీ, ప్రజాపాలన, ధరణి అంశాలపై సుదీర్ఘ సమీక్ష
- హాజరైన మంత్రులు, ప్రభుత్వ సలహాదారులు, ఉన్నతాధికారులు

ప్రజాహిత పాలన అందించాలి

అక్షర దర్బార్, హైదరాబాద్ : ప్రభుత్వాలకు కళ్లు, చెవులు కలెక్టర్లేనని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. సచివాలయంలో కలెక్టర్లు, పోలీస్ కమిషనర్లతో మంగళవారం సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో సీఎం రేవంత్‌తో పాటు మంత్రులు, ప్రభుత్వ సలహాదారులు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు. రైతు రుణమాఫీ, ప్రజాపాలన, ధరణి, వ్యవసాయం, హెల్త్, సీజనల్ వ్యాధులు, వన మహోత్సవం, మహిళా శక్తి, ఎడ్యుకేషన్, లా అండ్ ఆర్డర్, భద్రతా సంబంధిత సమస్యలు, యాంటి డ్రగ్ క్యాంపెయిన్ వంటి అంశాలపై సుదీర్ఘంగా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడిన రేవంత్.. ఎన్నికల కోడ్ ముగిసిన వెంటనే పారదర్శకంగా కలెక్టర్ల బదిలీలు నిర్వహించామని చెప్పారు. ఒక శంకరన్, ఒక శ్రీధరన్ లా సామాన్య ప్రజలు ఎప్పుడూ గుర్తు పెట్టుకునేలా పనిచేయాలని కలెక్టర్లకు సూచించారు. డిసెంబర్ 24, 2023న కలెక్టర్లతో మొదటిసారి సమావేశం నిర్వహించాం. ప్రజాపాలన ద్వారా దరఖాస్తులు స్వీకరించి నిజమైన లబ్ధిదారులను గుర్తించాలని ఆ సమావేశంలో ఆదేశించాం. ఎన్నికల కోడ్ ముగియగానే పారదర్శకంగా కలెక్టర్ల బదిలీలు నిర్వహించాం. ప్రభుత్వానికి కళ్లు, చెవులు మీరే.. కలెక్టర్లలో వివిధ రాష్ట్రాల నుంచి ఇక్కడికి వచ్చినవారు ఉన్నారు. తెలంగాణ సంస్కృతిలో భాగస్వామ్యమైతేనే మీరు ప్రజలకు సరైన సేవలు అందించగలుగుతారు. తెలంగాణను మీ సొంత రాష్ట్రంగా భావించి పనిచేయాలని రేవంత్ ఆదేశించారు.

క్షేత్రస్థాయిలో పర్యటించాల్సిందే..

ప్రజలకు ప్రయోజనం చేకూరేలా మానవీయ కోణంలో మీ నిర్ణయాలు ఉండాలి. క్షేత్ర స్థాయిలో ప్రజల ఆలోచన ఏంటో తెలుసుకోండి. కేవలం ఏసీ గదులకే పరిమితమైతే మీకు కూడా ఎలాంటి సంతృప్తి ఉండదు. మీ ప్రతీ చర్య ఇది ప్రజా ప్రభుత్వం అని ప్రజలకు తెలిసేలా ఉండాలి. ఈ ప్రజా ప్రభుత్వంలో పారదర్శక ప్రజాహిత పాలన అందించాలి. సంక్షేమం, అభివృద్ధిని బ్యాలెన్స్ చేస్తూ ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత మీపైనే ఉంది. కలెక్టర్లు క్షేత్రస్థాయిలో పర్యటించాల్సిందే.. ప్రతీ పేద విద్యార్థి కోసం ప్రభుత్వం ప్రతీ నెలా రూ.85 వేలు ఖర్చు పెడుతోంది. తెలంగాణ పునర్నిర్మాణంలో విద్యా వ్యవస్థ అత్యంత కీలకం. విద్యావ్యవస్థ దెబ్బతినకుండా చర్యలు తీసుకోవాలి అని రేవంత్ ఆదేశించారు.

ఆరు గ్యారెంటీల అమలు బాధ్యత మీదే..

ప్రభుత్వ స్కూళ్లు, ప్రభుత్వ ఆసుపత్రులను పర్యవేక్షించాల్సిన బాధ్యత కలెక్టర్లు తీసుకోవాలి. కొన్ని ప్రభుత్వ పాఠశాలల్లో టీచర్లు బదిలీ అయితే.. విద్యార్థులు సొంత కుటుంబ సభ్యుడిలా స్పందించారు. కలెక్టర్లు బదిలీ అయినా ప్రజల నుంచి అలాంటి స్పందన వచ్చేలా మీ పనితనం ఉండాలి. ప్రజావాణి సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలి. ఆరు గ్యారంటీలను పారదర్శకంగా అమలు చేసే బాధ్యత మీపైనే ఉంది. ఇది ప్రజా ప్రభుత్వం అని ప్రజలకు విశ్వాసం కల్పించాలి.' అని కలెక్టర్లకు సీఎం రేవంత్ రెడ్డి దిశానిర్దేశం చేశారు.

మెగా వైద్యశిబిరం

- తల్లిదండ్రుల జ్ఞాపకార్థం స్వగ్రామంలో సోదరుల నిర్వహణ
- ఉచితంగా మందుల పంపిణీ

గ్రామస్తులకు వైద్య పరీక్షలు చేస్తున్న వైద్యులు

అక్షర దర్బార్, ఏటూరునాగారం: మానవసేవే మాధవ సేవ అన్న నానుడిని నిజం చేస్తున్నారు ఆ అన్నదమ్ములు.. సేవ చేయాలనే మంచి హృదయంతో నిస్సహాయులకు సేవ చేస్తూ వారి మన్ననలు పొందుతున్నారు. వర్షాకాలం దృష్ట్యా మారుమూల పల్లెల్లోని ప్రజలకు వైద్య సేవలు అవసరమని భావించిన సోదరులు తుమ్మ ప్రభాకర్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి, సంజీవ్ రెడ్డి తమ తల్లిదండ్రుల జ్ఞాపకార్థం మెడికవర్ మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి సౌజన్యంతో ములుగు జిల్లా ఏటూరునాగారం మండలం చిన్నబోయినపల్లి గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో మెగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. 20 రకాల వైద్య నిపుణులతో అన్ని రకాల వ్యాధులకు టెస్టులు, స్కానింగ్ చేసి ఉచిత మందులు పంపిణీ చేశారు. సుమారు 500 మందికి వైద్య పరీక్షలు నిర్వహించినట్లు వారు వెల్లడించారు.

రాష్ట్రస్థాయి క్రీడాపోటీలకు

న్యూ విజన్ విద్యార్థులు

అక్షర దర్బార్, దుగ్గొండి : రాష్ట్రస్థాయి రెజ్లింగ్, కబడ్డీ పోటీలకు మండలంలోని గిర్నిబావి న్యూ విజన్ హైస్కూల్ విద్యార్థులు ఎంపికైనట్లు కరస్పాండెంట్ పోరెడ్డి నరసింహారెడ్డి తెలిపారు. ఆదివారం జరిగిన ఉమ్మడి వరంగల్ జిల్లా స్థాయి రెజ్లింగ్ పోటీల్లో పాఠశాల విద్యార్థులు పాల్గొని ప్రతిభ కనబర్చినట్లు ఆయన తెలిపారు. 65-90 కేజీల విభాగంలో చరణ్, వరుణ్, వెంకటేష్, సాకేత్, నవీన్ మొదటి బహుమతి సాధించగా, అండర్ 17 విభాగం కబడ్డీ పోటీల్లో ప్రథమ బహుమతి గెలుచుకున్నారు. రాష్ట్రస్థాయికి ఎంపికైన రాజేందర్, మున్నా, జగన్, రాంచరణ్ , శివమణి ఎంపికైనట్లు తెలిపారు. ముఖ్య అతిథిగా మంత్రి కొండా సురేఖ హాజరై ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు ప్రశంసా పత్రాలతో పాటు మెమెంటోలను అందజేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఎరుకల మహిపాల్ రెడ్డి, డైరెక్టర్ మోతే రాజు, వ్యాయామ ఉపాధ్యాయులు రాజేందర్, శ్రీధర్, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రశంసా పత్రాలతో ఉపాధ్యాయులు, విద్యార్థులు

వైభవంగా శీత్లా భవానీ పండుగ

అక్షర దర్బార్, పరకాల : శాయంపేట మండలం సూర్య నాయక్ తండాలో శీత్లా భవానీ పండుగను గిరిజనులు వైభవంగా జరుపుకున్నారు. పంటలు సమృద్ధిగా పండాలని, ఎలాంటి దుష్టశక్తులు దృష్టి పడకుండా చల్లగా బ్రతకాలని దేవతను వేడుకున్నట్లు మాజీ సర్పంచ్ భుక్య రమేష్ తెలిపారు. కార్యక్రమంలో బానోత్ మొగిలి, మాజీ ఉప సర్పంచులు వస్రాం, అజ్మీరా లక్ష్మణ్, మాజీ ఎంపీటీసీ రెడ్యానాయక్, గ్రామ అధ్యక్షుడు రవీందర్, మాలోతు రామన్, భాష, లింగు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

మొక్కులు చెల్లిస్తున్న గిరిజనులు

సీపీఐ మండల కార్యదర్శిగా

బందు మహేందర్

అక్షర దర్బార్, తొర్రూరు: తొర్రూరు మండలం సీపీఐ నూతన కమిటీని మంగళవారం ఎన్నుకున్నారు. మండల కార్యదర్శిగా బందు మహేందర్, సహాయ కార్యదర్శిగా పెరబోయిన కిరణ్ కుమార్ ను సీపీఐ జిల్లా కార్యదర్శి బి.విజయ్ సారథి, రాష్ట్ర కంట్రోల్ కమిషన్ సభ్యుడు తమ్మెర విశ్వేశ్వరరావు ప్రకటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తమకు పదవీ బాధ్యతలు కల్పించిన పార్టీ నేతలకు ధన్యవాదాలు తెలిపారు.

కార్యదర్శి, మహేందర్

సహాయ కార్యదర్శి, కిరణ్ కుమార్

కొరియోగ్రాఫర్ రాకేష్ కుటుంబానికి

కౌన్సిలర్ చేయూత

బియ్యం, నిత్యావసర సరుకులు అందజేసిన పూర్ణచారి

అక్షర దర్బార్, పరకాల : గుండెపోటుతో మరణించిన కొరియోగ్రాఫర్ గూడెల్లి రవిరాకేష్ కుటుంబానికి కౌన్సిలర్ పూర్ణచారి చేయూతనందించారు. పరకాల పట్టణంలోని మాదారం కాలనీలో 9వ వార్డు కౌన్సిలర్ బెజ్జంకి పూర్ణచారి మృతుడి కుటుంబానికి తన వంతుగా 25కిలోల బియ్యం, కిరాణ సామాగ్రిని అందజేశారు. ఆపదలో ఉన్న కుటుంబాన్ని ఆదుకునేందుకు పెద్దమనసుతో ముందుకువచ్చిన కౌన్సిలర్ ను పలువురు కాలనీవాసులు అభినందించారు. కార్యక్రమంలో పసుల ప్రశాంత్, బుస్స శివశంకర్, చెరుకు వేణు, మంద టుబీట్, కన్నం సుధాకర్, సూదమల్ల శ్రీనివాస్, గూడెల్లి వెంకటేష్, రాజు, సుదర్శన్, కార్తీక్, అర్జున్, శివ, విక్రమ్, రంజిత్, నాగేంద్ర పాల్గొన్నారు.

బియ్యం, సరుకులు అందజేస్తున్న పూర్ణచారి

కుడా చైర్మన్ ను

కలిసిన సదానందం

అక్షర దర్బార్, పరకాల : కుడా చైర్మన్ ఇనుగాల వెంకట్రామిరెడ్డిని హనుమకొండలోని కుడా కార్యాలయంలో మంగళవారం మాజీ ఓడీ ఎంఎస్ వైస్ చైర్మన్ గోల్కొండ సదానందం మర్యాదపూర్వకంగా కలిశారు. చైర్మన్ గా పదవీ బాధ్యతలు చేపట్టిన సందర్భంగా పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.


పుష్పగుచ్ఛం అందజేస్తున్న సదానందం

అక్షర దర్బార్ voice of the people తెలుగు దినపత్రిక

పంచాయతీ సిబ్బందికి రూ.150కోట్లు విడుదల

- ఇటీవలే సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డికి వినతిపత్రం ఇచ్చిన ఉద్యోగులు
- వెంటనే పెండింగులో ఉన్న వేతనాలు విడుదల
- 29,676 మంది ఉద్యోగుల ఖాతాల్లో నగదు జమ
- ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపిన రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ నాగరాజు

అక్షర దర్బార్,కేసముద్రం : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. తాజాగా రైతన్నలకు రుణమాఫీపై గైడ్ లైన్స్ జారీ చేయగా.. అటు పంచాయతీ సిబ్బందికి గుడ్ న్యూస్ చెప్పింది. పెండింగులో ఉన్న వేతనాల బకాయిలను విడుదల చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డికి.. గ్రామపంచాయతీ ఉద్యోగుల రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ కందిపాటి నాగరాజు ఆధ్వర్యంలో వినతి పత్రం అందించారు. పంచాయతీ సిబ్బందికి జీతాలు లేక ఇబ్బందులు పడుతున్నారని, పెండింగ్ వేతనాలు విడుదల చేసే విధంగా చర్యలు తీసుకోవాలని వినతి పత్రంలో కోరారు. సానుకూలంగా స్పందించిన వేం నరేందర్ రెడ్డి.. ఈ అంశాన్ని సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. వెంటనే రాష్ట్ర పంచాయతీ రాజ్ ప్రిన్సిపల్ సెక్రటరీ అనితా రామచంద్రన్.. రూ.150కోట్ల 57లక్షలను విడుదల చేస్తూ ఆర్డర్ ఇష్యూ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 29వేల 676 మంది పంచాయతీ సిబ్బందికి పెండుగు వేతనాలు పడనున్నాయి.

వేం నరేందర్ రెడ్డికి వినతిపత్రం ఇస్తున్న ఉద్యోగులు(ఫైల్)

ఇక ప్రభుత్వ నిర్ణయంపై గ్రామపంచాయతీ ఉద్యోగుల రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ కందిపాటి నాగరాజు.. రాష్ట్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. వినతిపత్రం ఇచ్చిన వెంటనే స్పందించి ప్రభుత్వం దృష్టికి తమ సమస్యను తీసుకెళ్లిన మా మానుకోట ముద్దుబిడ్డ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు వేం నరేందర్ రెడ్డికి.. నాగరాజు ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయంతో పంచాయతీ సిబ్బంది ఉద్యోగులు హర్షం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. గతంలో నెలల తరబడి జీతాలు పెండింగ్ ఉండేవని.. ఈ కొనసాగింపునకు స్వస్తి పలుకుతూ... ప్రజాప్రభుత్వం రేవంత్ రెడ్డి నేతృత్వంలో పంచాయతీ సిబ్బందికి అండగా నిలబడినందుకు నాగరాజు కృతజ్ఞతలు తెలియజేశారు.

అవార్డును అందుకుంటున్న కానిస్టేబుల్ రాజు

కానిస్టేబుల్ రాజుకు జాతీయ అవార్డు

అక్షర దర్బార్, నర్సంపేట: ఖానాపురం మండలం రాగంపేట గ్రామానికి చెందిన కన్నె కుమారస్వామి –రమణి దంపతుల పెద్ద కుమారుడు బ్లడ్ డోనర్ అండ్ బ్లడ్ మోటివేటర్, కానిస్టేబుల్ కన్నె రాజు భారతీయ స్ఫూర్తి సేవా రత్న జాతీయ అవార్డుకు ఎంపికయ్యాడు. తెలంగాణ సరస్వతి పరిషత్ హైదరాబాద్ లో స్పూర్తి సర్వీస్ సొసైటీ ఇండియా ఎన్జీవో ఫౌండర్ అండ్ ప్రెసిడెంట్ లయన్ డాక్టర్ ఆకుల రమేష్ మంజుల ఆధ్వర్యంలో వివిధ రంగాల్లో అత్యున్నత సేవలు అందించిన వారికి ఈ అవార్డును అందజేస్తారు. కానిస్టేబుల్ కన్నె రాజు 19 ఏళ్లుగా రక్తదానం, అన్నదానం, అవయవదానం, విద్యాదానం, హరితహారం, స్వచ్ఛభారత్, కరోనా కష్టకాలంలో ప్లాస్మాదానం ఇలా అనేక సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నందుకు గానూ అవార్డును అందుకున్నారు. కార్యక్రమంలో డాక్టర్ గూడూరి చెన్నారెడ్డి పాల్గొన్నారు.

సర్టిఫికెట్లను పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు

ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారమే బదిలీలు

భూపాలపల్లి అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు

అక్షర దర్బార్, భూపాలపల్లి : మంగళవారం ఐడీఓసీ కార్యాలయంలో జిల్లా పరిధిలోకి వచ్చే జూనియర్ అసిస్టెంట్లు, టైపిస్టులు, కార్యాలయ సబార్డినేట్ల బదిలీల ప్రక్రియకు కౌన్సెలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం ఒకే చోట నాలుగేళ్లుగా పని చేస్తున్న జూనియర్ అసిస్టెంట్లు, టైపిస్టులు, కార్యాలయ సబార్డినేట్లను పారదర్శకంగా బదిలీలు చేపట్టినట్లు తెలిపారు. మంగళవారం నిర్వహించిన కౌన్సెలింగ్ కు అందుబాటులో లేని సిబ్బంది ఈ నెల 28న మరోసారి హాజరుకావాలని సూచించారు. కార్యక్రమంలో జడ్పీ సీఈఓ విజయలక్ష్మి, అధికారులు పాల్గొన్నారు.

'అమ్మ మాట- అంగన్ వాడీ బాట'

గ్రామాల్లో అంగన్ వాడీ కేంద్రాల ఆధ్వర్యంలో ర్యాలీలు

అక్షర దర్బార్ , పరకాల: నడికూడ మండల కేంద్రంలో మంగళవారం అమ్మ మాట అంగన్ వాడీ బాట కార్యక్రమంలో భాగంగా ర్యాలీ నిర్వహించారు. ముఖ్య అతిథిగా సీడీపీవో భాగ్యలక్ష్మి పాల్గొని మాట్లాడుతూ పూర్వ ప్రాథమిక విద్యకు సంబంధించిన పిల్లలను అంగన్ వాడీలో చేర్పించాలని సూచించారు. కార్యక్రమంలో సూపర్ వైజర్లు శ్రీదేవి, రాజా రాణి, టీచర్లు నారగాని అనిత, సంపూర్ణ, కళావతి, వినోద, హేమలత, సుగుణ, భాగ్యలక్ష్మి పాల్గొన్నారు.

కేసముద్రంలో..

అమ్మ మాట అంగన్ వాడీ బాట కార్యక్రమంలో భాగంగా మంగళవారం కేసముద్రం మండలం భూక్యరాం తండాలో ర్యాలీ నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఐసీడీఎస్ సూపర్ వైజర్ దుర్గ పాల్గొని మాట్లాడుతూ.. పూర్వ ప్రాథమిక విద్యకు సంబంధించిన పిల్లలను అంగన్వాడీలో చేర్పించాలని తెలిపారు. కార్యక్రమంలో ఏఎన్ఎం యాకమ్మ, ఆశ, అంగన్వాడీ టీచర్ సలీమ పాల్గొన్నారు.

మల్లారంలో..

అక్షర దర్బార్, మల్హర్ : మండలంలోని మల్లారం అంగన్ వాడీ కేంద్రంలో పిల్లలకు మంగళవారం అక్షరాభ్యాసం, వనమహోత్సవం చేపట్టారు. అనంతరం గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో అంగన్ వాడీ సూపర్ వైజర్ సరస్వతి, పంచాయతీ కార్యదర్శి చేలకల రాజు, అంగన్వాడీ టీచర్లు రుద్రమదేవి, కాంతమ్మ, పద్మ, విజయ, కారోబార్ జె.శ్రీకాంత్, ఫీల్డ్ అసిస్టెంట్ సుమలత పాల్గొన్నారు.

నడికూడ: ర్యాలీ నిర్వహిస్తున్న అంగన్ వాడీ సిబ్బంది

వాహన పత్రాలను పరిశీలిస్తున్న ఎస్సై నీలోజు వెంకటేశ్వర్లు

వాహనదారులు హెల్మెట్ తప్పక ధరించాలి

అక్షర దర్బార్, దుగ్గొండి : వాహనదారులు తమ ప్రాణాల రక్షణకై హెల్మెట్లు తప్పక ధరించాలని ఎస్సై నీలోజు వెంకటేశ్వర్లు సూచించారు. మంగళవారం వరంగల్–నర్సంపేట ప్రధాన రహదారిలో గిర్నిబాయి వద్ద వాహనాలను తనిఖీ చేశారు. ఎస్సై వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. ఆర్టీఏ నియమాల ప్రకారం ప్రతి వాహనదారు డు అన్ని పత్రాలు కలిగి ఉండాలన్నారు. మద్యం సేవించి వాహనం న డిపితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో సిబ్బంది నాగరాజు, పూర్ణచందర్, రాజు తదితరులు పాల్గొన్నారు.

ఆదాయ మార్గాలను అన్వేషించాలి

భూపాలపల్లి మున్సిపల్ సాధారణ సర్వసభ్య సమావేశంలో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

అక్షర దర్బార్, జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి : భూపాలపల్లి మున్సిపాలిటీకి ఆదాయ మార్గాలను పెంచుకునే దిశగా ప్రజాప్రతినిధులు, అధికారులు దృష్టి సారించాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. మంగళవారం భూపాలపల్లి మున్సిపల్ కౌన్సిల్ హాల్లో చైర్ పర్సన్ సెగ్గం వెంకటరాణి అధ్యక్షతన జరిగిన సాధారణ సర్వసభ్య సమావేశంలో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పాల్గొని, మాట్లాడారు. ప్రధానంగా మున్సిపాలిటీకి వచ్చే ఆదాయ మార్గాలపై దృష్టి సారించాలని, మున్సిపల్ ఆస్తులను గుర్తించి రెండు, మూడు రోజుల్లో నివేదికలను సమర్పించాలని కమిషనర్ ను ఎమ్మెల్యే కోరారు. సమావేశంలో పలువురు కౌన్సిలర్లు మున్సిపల్ ఆస్తులపై వివరణ ఇవ్వాలని కమిషనర్ ను కోరగా అధికారులు సమాధానం ఇవ్వకపోవడంతో ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేశారు. వర్షాల నేపథ్యంలో విద్యుత్, మున్సిపల్ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సూచించారు. సమావేశంలో కమిషనర్ రాజేశ్వర్, తహసీల్దార్ శ్రీనివాస్, డీఈ శ్రీనాథ్ రెడ్డి, వైస్ చైర్మన్ గండ్ర హరీష్ రెడ్డి, కౌన్సిలర్లు, అధికారులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

భూపాలపల్లి వంద పడకల ప్రభుత్వ ఆసుపత్రి

వైద్యుల నిర్లక్ష్యం

- క్షీణించిన ఓ మహిళ ఆరోగ్య పరిస్థితి
- పక్కటెముకలు అంతా బాగుందని డిశ్చార్జ్ చేసి ఇంటికి పంపిన వైద్యులు
- ఆస్పత్రి సూపరింటెండెంట్ కు చెప్పిన పట్టించుకోలేదని బాధితురాలి కుమారుడి ఆరోపణ
- అవస్థ ఎక్కువ కావడంతో హనుమకొండ ఆస్పత్రిలో చేరిక
- స్కానింగ్ చేసి నాలుగు పక్కటెముకలు విరిగాయని డాక్టర్లు తెలిపారని కుమారుడి స్పష్టీకరణ
- జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యేకు ఫిర్యాదు చేస్తా
- బాధితురాలి కుమారుడు సాగి అరవింద్ స్పష్టీకరణ

ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న బాధితులరాలు

అక్షర దర్బార్, జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి : భూమికి సంబంధించి ఇరువర్గాల మధ్య జరిగిన గొడవలో ఓ మహిళకు తీవ్ర గాయాలయ్యాయి బాధిత మహిళ కుటుంబ సభ్యులు వైద్యం నిమిత్తం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ వంద పడకల ఆసుపత్రికి తీసుకువచ్చారు. నాలుగు రోజులు వైద్యం చేసి ఆరోగ్యం కుదుటపడిందని సదరు వైద్యులు డిశ్చార్జి చేశారు ఇంటికి వెళ్లిన అవస్థ తగ్గకపోవడంతో బాధిత మహిళను హన్మకొండలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి కుటుంబ సభ్యులు తీసుకువెళ్లారు అక్కడ స్కానింగ్ తీసిన వైద్యులు సదరు మహిళకు పక్కటెముకలు విరిగి పోయి ఇన్ఫెక్షన్ వచ్చి నీరు చేరిందని ఇన్ని రోజులు ఏం చేశారని వైద్యులు అడిగారని అప్పటిదాకా భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ వంద పడకల ఆసుపత్రి వైద్యులు నిర్లక్ష్యం చేసిన విషయము తమకు తెలియదని బాధితురాలు కుమారుడు తెలిపారు

వివరాల్లోకి వెళితే జయశంకర్ భూపాలపల్లి జిల్లా భూపాలపల్లి మండలం కొంపెల్లి గ్రామంలో భూ వివాద విషయంలో జరిగిన గొడవలో సాగి స్వరూప (42) అనే మహిళకు తీవ్ర గాయాలయ్యాయి చికిత్స నిమిత్తం ఈనెల 10న జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని వంద పడకల ప్రభుత్వ ఆసుపత్రికి గాయప డిన మహిళను తన కుటుంబ సభ్యులు తీసుక వచ్చారు. వైద్యులు పరీక్షలు నిర్వహించి నాలుగు రోజులపాటు (ఈనెల 14వ తేదీ వరకు) వైద్యం అందించి ఆరోగ్యం బాగా అయిందని ఇంట్లో రెస్టు తీసుకుంటే సరిపోతుం దని డిశ్చార్జి చేశారు. డిశ్చార్జి చేసే ముందు ఇంకా అవస్థ ఉందని మహిళ కుటుంబ సభ్యులు ఆస్పత్రి సూరింటెం డెంట్ డాక్టర్ నవీన్ కుమార్ దృష్టికి తీసుకువెళ్లిన పెద్దగా పట్టించుకోలేదని బాధితురాలి కుమారుడు సాగి అరవింద్ ఆరోపించారు. ఇంటికి వెళ్లాక అవస్థ ఇంకా తీవ్రం కావడంతో స్వరూపను హన్మకొండలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి చికిత్స నిమిత్తం తీసుకువెళ్లారు అక్కడ వైద్య పరీక్షలు నిర్వహించిన వైద్యులు తన తల్లికి పక్కటె ముకలు విరిగాయని ఇన్ఫెక్షన్ వచ్చి నీరు వచ్చిందని ఇన్ని రోజులు ఇంటి వద్ద ఏం చేశారని అడిగారని బాధి తురాలి కుమారుడు సాగి అరవింద్ తెలిపాడు. వంద పడకల ఆసుపత్రిలో తన తల్లికి వైద్యం అందించిన రిపోర్టులు ఇవ్వమంటే బయటకు ఇవ్వమని చెప్పి కేవలం డిశ్చార్జి స్లిప్పు ఇచ్చారని బాధితురాలి కుమారుడు తెలిపాడు. తల్లి ఆరోగ్య పరిస్థితి క్షీణించడానికి భూపాల పల్లి ప్రభుత్వ 100 పడకల ఆసుపత్రి లో వైద్యం చేసిన వైద్యుల నిర్లక్ష్యమే కారణమని వారిపై తగు చర్యలు తీసు కోవాలని జిల్లా కలెక్టర్ కు బాధితురాలి కుమారుడు అరవింద్ విజ్ఞప్తి చేశాడు.

మేము మెరుగైన వైద్యం అందించాం

డాక్టర్ నవీన్ కుమార్, సూపరింటెండెంట్

సాగి స్వరూప మా ఆసుపత్రిలో చేరినప్పటి నుండి మెరుగైన వైద్యము అందించాము మేము ఎలాంటి నిర్లక్ష్యము చేయలేదు ఆమెకు ఎక్స్ రే తీశాము, సిటీ స్కాన్ చేశాము ఎప్పటికప్పుడు మా ఆస్పత్రి వైద్యులు పరీ క్షించారు పక్కటెముకలు (రిబ్స్) క్రాక్ వచ్చాయి. దీనికి సర్జరీ విధానం ఉండదు కేవలం పట్టి వేసుకొని రెస్ట్ తీసు కోవాలి ఇందుకు అవసరమైన మెడిసిన్ ఇచ్చాము స్వరూప తన ఆరోగ్యం బాగుందని చెప్పిన తర్వాతనే ఇంటికి వెళ్లి రెస్ట్ తీసుకుంటే సరిపోతుందని డిశ్చార్జి చేశాము స్వరూపకు అవస్థ ఉందని వారి కుటుంబ సభ్యులు ఎవరు నాకు కలిసి చెప్పలేదు డిశ్చార్జికి ముందు స్వరూప బంధువు రాజేందర్ మాత్రం ఫోన్ చేసి చెప్తే వైద్యులను మరో మారు పంపించాను వారు ఆమెను పరీక్షించారు నా ఆరోగ్యము బాగున్నదని స్వరూప చెప్పిన తేనే డిశ్చార్జి చేశాము స్వరూపకు వైద్యం అందించాలని డిశ్చార్జికి ముందు ఎమ్మెల్యే గండ్ర సత్య నారాయణరావు కూడా తనకు ఫోన్ చేసి స్వరూప కు మెరుగైన వైద్యం అందించాలని చెప్పడం జరిగింది ఎప్ప టికప్పుడు వైద్యులు పరీక్షించి స్వరూపకు మెరుగైన వైద్యమే అందించారు మేము ఆమెకు వైద్యం అందించే విషయంలో ఏ మాత్రం నిర్లక్ష్యం చేయలేదు హనుమ కొండ ఆస్పత్రికి సంబంధించిన స్కానింగ్ రిపోర్టులు చూశాను కేవలం పక్కటెముకలు (రిబ్స్) క్రాక్ వచ్చినట్లే ఉన్నాయి

తీహార్ జైలులో

కవితకు అస్వస్థత

- దీన్ దయాల్ ఆస్పత్రికి తరలించిన అధికారులు
- నాలుగు నెలలుగా జైల్లోనే బీఆర్ఎస్ ఎమ్మెల్సీ..

అక్షర దర్బార్, ఢిల్లీ : ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో అరెస్టయ్యి తీహార్ జైలులో ఉన్న బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అస్వస్థతకు గురయ్యారు. ఇవాళ మధ్యాహ్నం వరకూ ఆరో గ్యంగానే ఉన్న ఆమె ఒక్కసారిగా అనారోగ్యంగా ఉన్నట్లు జైలు సిబ్బంది.. ఉన్నతాధికారులకు సమాచారం అందించారు. దీంతో హుటాహుటిన జైలు నుంచి ఆస్పత్రికి తరలించారు అధికారులు. ప్రస్తుతం దీన్ దయాల్ ఆస్పత్రిలో కవితకు చికిత్స అందిస్తున్నారు. అయితే కవితకు ఏమైంది..? ఏ విషయంలో ఆస్పత్రికి తీసుకెళ్లారనే దానిపై ఇంతవరకూ క్లారిటీ రాలేదు. మరి కొద్దిసేపట్లోనే ఆస్పత్రి వర్గాలు హెల్త్ బులెటిన్ రిలీజ్ చేసే అవకాశాలు కనిపిస్తు న్నాయి. దీంతోపాటు ఆస్పత్రి సూపరింటెండెంట్.. వైద్య బృందం కలిసి మీడియాతో మాట్లాడే ఛాన్స్ ఉందని ఢిల్లీ వర్గాలు చెబుతున్నాయి. ఈ విషయం తెలుసుకున్న కవిత కుటుంబ సభ్యులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. ఢిల్లీలోని బీఆర్ఎస్ నేతలను ఆస్పత్రికి పంపి.. ఎప్పటిక ప్పుడు సమాచారం అందించాలని అగ్రనేతలు కోరారు. దీంతో గులాబీ నేతలు దీన్ దయాల్ ఆస్పత్రికి చేరుకు న్నారు. వైద్యులతో మాట్లాడి కవిత ఆరోగ్య పరిస్థితిపై వాకబు చేస్తున్నారు. కవిత ఆరోగ్యంగా ఉండాలని కార్యక ర్తలు దేవుడిని ప్రార్థిస్తున్నారు. ఇక సోషల్ మీడియా వేదికగా అయితే.. 'గెట్ వెల్ సూన్ అక్కా..' అంటూ పెద్ద ఎత్తున కామెంట్స్ చేస్తున్నారు.

యువత చెడు వ్యసనాలకు

దూరంగా ఉండాలి

అక్షర దర్బార్, పరకాల : యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని పరకాల ఎక్సైజ్ సిఐ తాతాజీ అన్నారు. పరకాల పట్ట ణంలోని ఎస్సీ కళాశాలలో విద్యార్థులకు గంజాయి, మాదకద్ర వ్యాలతో అనర్థాలపై అవగాహన కల్పించారు. మాదక ద్రవ్యాలకు అలవాటుపడి జీవితాలను ఆగం చేసుకోవద్దని సూచించారు. చెడు వ్యసనాలకు దూరంగా ఉండి మంచి భవిష్యత్తు కోసం కష్టపడి చదువుకోవాలని కోరారు. కార్యక్ర మంలో కళాశాల డైరెక్టర్ సిరికొండ శ్రీనివాస చారి, ఎక్సైజ్ ఎస్సైలు వై.జ్యోతి, డి.సులోచన, సిబ్బంది, విద్యార్థులు తదిత రులు పాల్గొన్నారు.

ముదిరాజ్ లను బీసీ 'ఏ' లో చేర్చాలి

తహసీల్దార్ కు వినతి పత్రం అందజేసిన ముదిరాజ్ కులస్తులు

అక్షర దర్బార్, మల్హర్ : ముదిరాజ్ కులస్తులను బీసీ 'ఏ' జాబితాలోకి చేర్చాలని కోరుతూ మంగళ వారం తాడిచర్ల తహసీల్దారుకు రాష్ట్ర ముదిరాజ్ మహాసభ ప్రధాన కార్యదర్శి అశోక్ ముదిరాజ్ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణలో ఎక్కువ జనాభా కలిగిన ముదిరాజ్ కులస్తులను బీసీ డి నుంచి ఏ జాబితాలోకి చేర్చాలని కోరారు. కార్యక్రమంలో ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షులు జోరిక సదయ్య, ఉపాధ్యక్షులు మొగిలి, జిల్లా సొసైటీ ఛైర్మన్ చిలుకల పాణి, జోడు శ్రీను, తిరుపతి. ఆకుల రాజయ్య ముదిరాజ్, చంద్రయ్య,

తహసీల్దారుకు వినతిపత్రం ఇస్తున్న నాయకులు

పర్వతాలు, శంకర్, లక్ష్మయ్య, కుంట సదానందం, ఆకుల సదానందం, చొప్పరి రాజు, కుంట భూమయ్య, ఆకుల రాజబాపు తదితరులు పాల్గొన్నారు.

ముస్లింలకు కలెక్టర్ మొహర్రం శుభాకాంక్షలు

అక్షర దర్బార్, జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి : మొహర్రం పండుగను పురస్కరించుకుని జిల్లాలోని ముస్లింలకు కలెక్టర్ రాహుల్ శర్మ శుభాకాంక్షలు తెలిపారు. మొహర్రం పండుగ త్యాగానికి, స్ఫూర్తికి ప్రతీక అని, విశ్వాసం, నమ్మకం కోసం మహమ్మద్ ప్రవక్త మనవడు హజరత్ ఇమామ్ హుస్సేన్ బలిదా నాన్ని గుర్తు చేసుకోవటమే పండుగ ప్రత్యేకతన్నారు.

హత్య కేసులో

నిందితుడి అరెస్టు

అక్షర దర్బార్,కేసముద్రం: కేసముద్రం గ్రామ పరిధిలో ఇటీవల వ్యక్తిగత కారణాలతో ఓ వ్యక్తిని కొట్టి చంపిన కేసులో నిందితున్ని అరెస్టు చేసినట్లు మహబూబాబాద్ రూరల్ సిఐ సర్వయ్య తెలిపారు.మంగళవారం కేసముద్రం పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సిఐ ఈ ఘటనకు సంబంధించిన వివరాలను వెల్లడించారు.విలేజ్ కేసముద్రం గ్రామ పంచాయతీ పరిధిలోని చైతన్య నగర్ కాలనీకి చెందిన జిలకర నాగరాజు,వల్లందాస్ నగేష్ మధ్య గత కొంతకాలంగా వ్యక్తిగత విభేదాలు ఉన్నాయని తెలిపారు.ఈ ఘటనల నేపథ్యంలో వల్లందాస్ నగేష్,నాగరాజు మధ్య వివాదం జరిగిం దని నగేష్ నాగరాజు తలపై కర్రతో కొట్టి గొంతు నులిమి హత్య చేశాడని చెప్పారు.ఈ ఘటనలో నిందితుడైన నగేష్ ను మంగళ వారం అరెస్టు చేసి కోర్టులో హాజరు పరిచినట్లు సిఐ వివరిం చారు.ఈ సమావేశంలో ఎస్సై వంశీధర్,వారి సిబ్బంది పాల్గొన్నారు.